TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 170   బుధవారం 12-02-2025   పేజీలు :06   వేల : 05/-

## ప్రపంచంలో21వ శతాబ్దం భారత్‌దే..

### వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత

### ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 11 :** శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగించడంతో భారత దేశం మూడు రెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వివరించారు. సౌర ఉత్పత్తిని సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న పిఎం మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్,



పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## అమెరికాలో కెనడా 51వ రాష్ట్రం కావాలని కోరుకుంటున్న ట్రంప్



**వాషింగ్టన్:** కెనడా 51వ రాష్ట్రంగా మారాలని తాను తీవ్రంగా కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూపర్ బౌల్ ప్రీషోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అది ఆదివారం ప్రసారం అయింది. కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఇటీవల సూచించినట్లుగా, కెనడాను విలీనం చేసుకోవడం గురించి మీరు మాట్లాడటం 'నిజమైనదేనా' అని ఫాక్స్ న్యూస్ ఛానెల్‌కు చెంది బ్రెట్ బేయర్ అడిగినప్పుడు ట్రంప్ 'అవును..అది నిజమే' అన్నారు. 'కెనడాకు మనం సంవత్సరానికి 200 బిలియన్ల డాలర్లు కోల్పోతున్నాము కాబట్టి అది 51వ రాష్ట్రంగా మారడం మంచిదని నేను భావిస్తున్నాను. మనం కెనడాకు సబ్సిడీగా సంవత్సరానికి 200 బిలియన్ల డాలర్లను చెల్లిస్తున్నాము. దానిని నేను కొనసాగనివ్వను' అని ట్రంప్ వివరించారు. వాస్తవానికి అమెరికా కెనడాకు సబ్సిడీ ఇవ్వడం లేదు. చమురు వంటి వస్తువులతో సహజ వనరులు అధికంగా ఉన్న ఆ దేశం నుంచి అమెరికా ఉతత్తులను కొనుగోలు చేస్తోంది. ఇటీవలి సంవత్సరాలలో వస్తువుల వాణిజ్య అంతరం 2023 నాటికి 72 బిలియన్ల డాలర్లకు పెరిగింది. ఈ లోటు కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఇంధన దిగుమతులను ప్రతిబింబిస్తోంది. కెనడా వద్ద అపార సహజ వనరులు ఉన్న కారణంగానే అమెరికా ఆ దేశాన్ని తమ దేశంలో 51వ రాష్ట్రంగా కలుపుకోవాలని చూస్తోందని కెనడా ప్రధాని ట్రూడో అన్నట్లు సిబిసి పేర్కొంది. మెక్సికో, కెనడా నుంచి చేసుకునే దిగుమతులపై 25 శాతం దిగుమతుల సుంకాలు విధించాలనుకుంటున్నాడు. అయితే దానిని 30 రోజులపాటు ఆపడానికి గత వారం ట్రంప్ అంగీకరించారు. ట్రంప్ స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లను విధించనున్నట్లు సోమవారం తెలిపారు. మిలియనీర్ ఎలాన్ మస్క్ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ'(డిఓజిఈ)ని కూడా ట్రంప్ సమర్థించారు. ట్రంప్ ఇటీవల చేసిన డ్యాన్స్ సామాజిక మాధ్యంలో పాపులర్ మీమ్ కావడం గురించి అడిగినప్పుడు ట్రంప్ 'అదేమిటో నాకు తెలియదు' అన్నారు.


## అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు
- 1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి
- ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు
- విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో %ంజూ౧ఎశ్రీ% పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్నీల తయారీ ఆపేయాలని ట్రంప్ నిర్ణయం



**వాషింగ్టన్ :** అమెరికా కరెన్సీలో అతితక్కువ విలువున్న పెన్నీ (సెంట్స్)లను కొత్తగా తయారు చేయడాన్ని నిలిపేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారు. ఒక నాణెం మింటింగ్‌కు రెండు పెన్నీల ఖర్చు వస్తోందని, ఇదంతా వృధా వ్యవహారంగా అభివర్ణించారు. ఈమేరకు ఆయన ట్రూత్‌సోషల్‌లో పోస్టు చేశారు. పెన్నీల తయారీ నిలిపివేయాలని ట్రెజరీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశా. మనగొప్ప దేశ బడ్జెట్ నుంచి వృధాను తొలగించండి. అది పెన్నీ అయినా సరే' అని ఆ పోస్టులో వెల్లడించారు. న్యూఆర్లిన్స్‌లో సూపర్‌బౌల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఆయన స్వయంగా వెళ్లి వీక్షించారు. ఈ ప్రయాణం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ , మస్క్ నేతృత్వం లోని డోజ్ ఇప్పటికే ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో పలు లోపాలను గుర్తించినట్టు వెల్లడించారు. వీటిని గమనించడం లేదని, లేకపోతే అమెరికాపై ఇప్పటికంటే తక్కువ భారం ఉండేదని వెల్లడించారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# ఇండ్ల నిర్మాణానికి సరిపడా ఇసుకను అందుబాటులో ఉంచండి

## - రీచ్‌లు, స్టాక్ యార్డులను భౌతికంగా తనిఖ చేయండి

## - ఉన్నతాధికారులకు సీఎస్ శాంతికుమారి ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** రాష్ట్రంలో ఇసుక లభ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ (ఇసుక) అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్ల ను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో %=ఙూ, ఙూ్రా% స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి (లా ఒ ఆర్డర్) మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# మీ అభ్యంతరాలను మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లండి

## - మందకృష్ణ మాదిగకు సీఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎలాంటి సందేహాలు, అభ్యంతరాలున్నా మంత్రివర్గ ఉపసంఘంతోపాటు షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమిషన్ దృష్టికి తీసుకుపోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఎమ్.ఆర్.పీ.ఎస్. అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోగల సీఎం నివాసంలో మందకృష్ణ ఆయనతో భేటీ అయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ముఖ్యమంత్రి కమిట్ మెంట్ ను ఈ సందర్భంగా మందకృష్ణ అభినందించారు. ఒక కమిట్ మెంట్ తో వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి, సీఎంకు ఒక సోదరుడిగా అండగా ఉంటానని తెలిపారు. ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. రాజకీయ ప్రయాజనాలకు అతీతంగా, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీ వేసి, న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని, కేబినెట్ లో చర్చించి, అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా చేశామని చెప్పారు. వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు, అభ్యంతరాలున్నా కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని మందకృష్ణకు సీఎం సూచించారు.

# తునికాకు సేకరణ పనులు చేపట్టాలి

## -ఫారెస్ట్ శాఖ ఎదుట నిరసన, డోబ్రియల్ కు వినతి


గిరిజనులు, పేదలకు తునికాకు సేకరణ ఉపాధిని కల్పిస్తుందని, టెండర్లు పిలిచి నేరుగా ఆకు సేకరించాలని, రూలింగ్ పనులు ప్రారంభించాలని కోరుతూ అరణ్య భవన్ ఎదుట ప్లే కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎం ఆర్ డోబ్రియల్ గారిని హైదరాబాదులోని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందించారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, భద్రాచలం పార్లమెంట్ మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో ప్రతి ఏటా తునికాకు సేకరణను చేపడతారు. దీనిపై ఆధారపడి ప్రత్యక్షంగా ఐదు లక్షల మంది ఆదివాసులు, గిరిజనులు, గిరిజనేతర పేదలు లబ్ధి పొందుతున్నారు. పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తుంది. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఫిబ్రవరి చివరి వారంలో కొమ్ము కొట్టుడు (ప్రూనింగ్) పనులను ప్రారంభిస్తారు. ప్రూనింగ్ తర్వాత 45 రోజులకు తునికాకు ఏపుగా పెరిగి కోతకు వస్తుంది. సకాలంలో ఎక్కువ ప్రాంతాలలో ప్రూనింగ్ జరిగితే ఎక్కువ ఆకు దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. తద్వారా ఆదివాసులు గిరిజనులు గిరిజనేతర పేదలకు ఉపాధి ఎక్కువగా దొరుకుతుంది. అయితే తునికాకు సేకరణకు సంబంధించిన ప్రక్రియను జాప్యం నెలకొంది. ఇక్కడ అటివి శాఖ చొరవ తీసుకొని సరిగ్గా స్పందించడం లేదని దీన్నిబట్టే అర్థమవుతుంది. సకాలంలో కొమ్ము కొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. తునికాకు సీజన్లో ఒక్కొక్క కుటుంబం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించుకుంటుంది. అయితే మొత్తాన్ని బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తుంది. ఈ తునికాకు సీజన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివాసి గిరిజనులు పెళ్లి తదితర శుభకార్యాలను పెట్టుకుంటారు. దీనిపై ఆధారపడే సంతలో, మార్కెట్లో ఆర్థిక కార్యకలాపాలు బాగా పుంజుకుంటాయి. ట్రాన్స్పోర్ట్ రంగంలో గోడౌన్ల వద్ద లోడింగ్ అన్లోడింగ్ పనుల ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. ఇదంతా గొలుసు కట్టు చర్య. టెండర్ల సమయంలో ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో కాంట్రాక్టర్లు చెల్లించిన మొత్తాన్ని ఖర్చులు పోను మిగతా డబ్బులు కార్మికులకే తిరిగి బోనస్ రూపంలో చెల్లించడం ఆనవాయితీ. దీన్ని 2006 నుండి అమలులోకి తెచ్చారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం బోనస్ విషయంలో తీవ్ర అన్యాయం చేసింది. 2016 నుండి పెండింగ్లో పెట్టింది. ఆదివాసి గిరిజన సంఘాల పోరాటాల తర్వాత జిల్లాలకు డబ్బులు విడుదల చేశామని సిసిఎఫ్ ప్రకటించారు. పూర్తిస్థాయిలో కూలీలకు అందలేదు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మాట్లాడుతూ... ఫిబ్రవరి మొదటివారం నడుస్తున్నప్పటికీ నేటికీ తునికాకు టెండర్లు పూర్తికాలేదు. లక్షలాది మంది ప్రజల ఉపాధి దెబ్బతినేటట్లున్నది. ఈపాటికి ప్రూనింగ్ పనులు చేపట్టవలసిన అవసరం ఉన్నది. ఏజెన్సీ ప్రాంతాలలో తునికాకు దొరికే ప్రాంతాలలో కార్మికులు ఉపాధి కోల్పోకుండా తగిన చర్యలు చేపట్టాలి. టెండర్లు నిర్వహించకపోతే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అయినా నేరుగా ఆకు సేకరించవచ్చు. ఈ రెండిటిలో ఏదో ఒకటి సత్వరమే నిర్ణయం తీసుకొని పది రోజులలో ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు కారం పుల్లయ్య, ఆత్రం ధనుష్, ఎర్మ పున్నం, నాయకులు భాగాల రాజన్న, తొడసం శంభు, ఆత్రం కృష్ణన్న, పొలం రాజేందర్, మాడవి నాగోరావు, విష్ణు, దుగ్గి చిరంజీవి, జగిరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# చిల్కూర్ ప్రధాన అర్చకుడి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**రంగారెడ్డి** జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ లో ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఎం పార్టీ వారికి సంపూర్ణ మద్దతు తెలియజేసింది. మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ గారు ఎంతో కృషి చేశారు. రంగరాజన్ గారు లౌకికవాది, ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. ముఖ్యంగా రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగరాజన్ గారిని పరామర్శించి మద్దతు తెలియజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, హిమబిందు, శ్రీరామ్ నాయక్, ఆశయ్య, కోట రమేష్, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్, జగదీష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సిపిఎం చేవెళ్ల, మొయినాబాద్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో పొమ్మనలేక పోగ

## ఏపీ పాలిటిక్స్‌లో.. హాట్ హాట్ డిస్కషన్

**అమరావతి, ఫిబ్రవరి 11:** వైసీపీలో ఏదో జరుగుతోంది.. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు ఆ పార్టీని వీడగా.. ఇప్పుడు స్వయంగా ఆ పార్టీ అధినేతే కొందరికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారట. ఇప్పుడిదే అంశంపై ఏపీ పాలిటిక్స్‌లో.. ముఖ్యంగా వైసీపీలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. ఇంతకీ జగన్ రెడ్డి పార్టీలో ఏం జరుగుతోంది. ఎవరిని పంపించేందుకు పొగ పెడుతున్నారు. ఎవరి రాక కోసం ఎవరిని బలి చేసే ప్రయత్నం జరుగుతోంది. ఫ్యాన్ పార్టీలో.. ఓవైపు కొన్ని రెక్కలు తమంతట తాము విడిపోతుంటే.. మరోవైపు.. ఉన్న రెక్కలను సైతం ఊడగొట్టే ప్రయత్నాలను చేస్తున్నారట ఆ పార్టీ అధినేత. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న పార్టీ నేతలు.. ఇవేం పనులు అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో పంక పార్టీ కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇక టీడీపీ నేతృత్వంలోని కూటమి పార్టీలు భారీ సీట్లతో జయకేతనం ఎగురవేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇక అప్పటి నుంచి వైసీపీ పతనం స్టార్ట్ అయ్యింది. ఆ పార్టీకి ఇక భవిష్యత్ లేదని భావించిన పలువురు ముఖ్య నేతలు.. వైసీపీని వీడారు. మరికొందరు వీడే ప్లాన్స్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, తాజా రాజ్యసభ సభ్యులు సైతం జగన్‌కు గుడ్ బై చెప్పి.. తలోదారి చూసుకున్నారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి బలమైన నాయకుల కొరత ఏర్పడింది. ఇలాంటి క్రమంలో వైసీపీలో ఓ ట్విస్ట్ చోటు చేసుకుంది. సాధారణంగా ఉన్న బలాన్ని కాపాడుకోవడంతో పాటు.. కొత్త బలాన్ని తెచ్చుకోవడం కోసం ఏ పార్టీ అయినా.. ఏ రాజకీయ నాయకుడైనా ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీలో మాత్రం సీన్ రివర్స్ అవుతోందట. అందుకే ఈ విసయంలో పెద్ద చర్చనీయాంశమైంది.ఇంతకాలం నేతలు తమ పొలిటికల్ కెరీర్ కోసం వైసీపీని వీడుతూ వస్తుండగా.. ఇప్పుడు వైసీపీ అధినేతే స్వయంగా కొందరిని పంపించే ప్రయత్నాలు చేస్తున్నారట. మాజీ మంత్రి రోజాను పార్టీ నుంచే సాగనంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. రోజా సేవలు ఇక చాలని.. బలమైన నాయకుడు అవసరమని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నారట. ఇందులో భాగంగానే.. గాలి ముద్దు కృష్ణమ నాయుడు రెండో కుమారుడిని వైసీపీలోకి చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు జగన్. యువ నాయకుడు గాలి జగదీష్.. బుధవారం నాడు జగన్ సమక్షంలో వైసీపీలో చేరే అవకాశం ఉందంటున్నారు.అయితే, ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. జగదీష్ చేరికపై రోజాకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదట. ఈ విషయంపైనా వైసీపీలో బిగ్ డిస్కషన్ నడుస్తోంది. నగరి నియోజకవర్గానికి రోజాను దూరం చేయాలనే.. జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరిలో రోజా ఘోరంగా ఓడిపోయింది. రోజా నాయకత్వాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. దాని ఫలితమే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమి. గ్రామ స్థాయిలో సర్పంచ్‌ల నుంచి.. జడ్పీటీసీల వరకు చాలా మంది వైసీపీ నాయకులు రోజాని వ్యతిరేకించి.. రోజాకు వ్యతిరేకంగా పని చేశారు. ఇప్పటికీ ఆమె నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. పార్టీ అధినేత జగన్‌కు రోజాపై అనేక ఫిర్యాదులు కూడా చేశారు. ఈ క్రమంలోనే.. ఇక రోజా సేవలకు సెలవు చెప్పాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇందులో భాగంగానే యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నారట.వాస్తవానికి జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు రోజా వైసీపీ కోసం చాలా ఫైట్ చేశారు. ఆయన ప్రత్యర్థులు చేసిన కామెంట్స్, విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చేశారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో ఫైర్ అవుతూ.. ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. మరి అలాంటి నాయకురాలిని జగన్ దూరం పెట్టాలని భావిస్తున్నట్లు వస్తున్న వార్తలు సంచలనం రేపుతున్నాయి. మరి నిజంగానే రోజాను పక్కనపెట్టే ఉద్దేశ్యంతోనే జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారా.. రోజా ప్రాధ్యాన్యతను తగ్గించి జగదీష్‌కు ప్రాధన్యతను కల్పిస్తారా.. ఒకవేళ అదే జరిగితే రోజా భవిష్యత్ ఏంటి అనేది తెలియాలంటే.. జరుగబోయే పరిణామాల కోసం వేచి చూడాల్సిందే.

# మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి ఫిబ్రవరి 11 :** మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

# మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా అధికారుల సూచనలు భక్తులు పాటించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




**ములుగు ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 11:** ఈనెల 12 బుధవారం నుండి ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.తాడువాయి మండలం మేడారంలో జరుగనున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగిందని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో భక్తులు జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు చేయడం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి, ఐలాపూర్ గ్రామాలలో జరుగనున్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 11 :**పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తో కలిసి మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించుట కోసం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు వారి పరిధిలోని రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సంభాషించి చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి పాఠశాల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ అధికారుల దగ్గర ఉండాలని మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యార్థుల స్థాయిని తెలిపి మార్చిలో వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ఇంటి వద్ద కూడా చదివించుటకు ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ఏ చర్యలు తీసుకున్నారో ఎంఈఓ లు పరిశీలించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు నుండి అందజేయబడినటు వంటి 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రతి ఒక్కరు విధిగా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకి చదువు యొక్క ఆవశ్యకతను తెలుపుతూనే ఒకవేళ ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు ఎలాంటి తొందరపాటు తప్పు నిర్ణయాలు తీసుకోకుండా జీవితం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏ సి జి ఈ అప్పని జయదేవ్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

### - రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




**ములుగు ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 11:** ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేయాలి

**ధర్మపురి (మన వెలుగు) ఫిబ్రవరి 11 :** కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయన్ని ధర్మపురి మండలం నేరెళ్లలో మంజూరు చేయగా దాన్ని తరలించకుండ నెరెల్లలోనే యధావిధిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కొనసాగించాలని కోరుతూ మంగళవారం రోజున డిల్లీ లోని కేంద్ర విద్య శాఖ మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ గారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,ఎంపి వంశి క్రిష్ణ గారు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని జగిత్యాల జిల్లా ధర్మపురిలో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనలో భాగంగా నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం అన్ని విధివిధానాలను పూర్తి చేయడం జరిగిందని,రాష్ట్ర స్థాయిలో గౌరవనియులైన అధికారులకు అనేక అభ్యర్థనలు సమర్పించి,మార్గదర్శకాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురిలోని నేరేళ్ల గ్రామం వద్ద 30 ఎకరాల ప్రభుత్వ భూమిని, రోడ్డు కనెక్టివిటీని గుర్తించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని,తెలంగాణ ప్రభుత్వం ధర్మపురికి చెందిన నేరెళ్లతో పాటు (18) జవహర్ నవోదయ విద్యాలయల ఏర్పాటుకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందని,ఎన్వీఎస్ నోటిఫికేషన్ ప్రకారం,ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఏ) నేరెళ్లతో సహా తెలంగాణలోని 7 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడానికి ఆమోదించడం జరిగిందని, తదనుగుణంగా 2025 విద్యా సంవత్సరంలో పాఠశాల కార్యకలాపాలు ప్రారంభించాలనే లక్ష్యంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ గారు నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,పై విషయాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రంలోని ధర్మపురి మండలం నేరెళ్లలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేసేలా సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించవలసిందిగా కేంద్ర మంత్రి గారిని కలిసి వారిని కోరడం జరిగిందని,దానిపైన వారు కూడా సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని పరిశీలిస్తామని తెలిపడం జరిగిందని ఈ సంధర్భంగా తెలిపారు



# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

### - విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం

### - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి






**కరీంనగర్ (మన వెలుగు) ఫిబ్రవరి 11 :** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి నరేందర్ రెడ్డి : పట్టభద్రుల సమస్యల పరిష్కారం తో పాటు.. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్టు వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే సూచిక బోర్డు

**జగిత్యాల రూరల్ (మన వెలుగు) ఫిబ్రవరి 11 :** జగిత్యాల గ్రామీణ మండలం అంబారి పేట 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే దేవాలయం వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశామని, ఏ మతాన్ని గానీ వ్యక్తులను గానీ కించపరచాలనే ఉద్దేశం మా గ్రామస్తులకు లేదని అంబారిపేట గ్రామస్తులు స్పష్టం చేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు అన్య మత ప్రచారం నిషేధం అంటూ సూచిక బోర్డు ఏర్పాటు చేయగా ఆ బోర్డును తీసివేయాలంటూ ఓ వ్యక్తి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ సూచన బోర్డును తొలగించాలని గ్రామస్తులపై ఒత్తిడి చేయడంతో మంగళవారం మధ్యాహ్నం గ్రామస్తులందరూ అధికారుల చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ గంగాధర్ హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ గ్రామానికి కొంతమంది క్రిస్టియన్ మత ప్రచారకులు వచ్చి గ్రామానికి చెందిన మహిళలను మతం మారాలంటూ ఒత్తిడి తెచ్చారని, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వారిని గ్రామం నుండి పంపివేశామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ పై ఓ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయడం జరిగిందన్నారు. పవిత్రమైన దేవాలయం కొండపై గుర్తుతెలియని వ్యక్తులు సిలువ గుర్తు ఏర్పాటు చేశారని, ఈ విషయంలో కూడా వివాదం చెలరేగిందని గుర్తు చేశారు.పవిత్రమైన ఆలయం వద్ద అన్యత ప్రచారం, అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదనే ఉద్దేశంతో తాము ముందస్తు జాగ్రత్త ఈ సూచిక బోర్డును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. గ్రామస్తుల మనోభావాలకు వ్యతిరేకంగా కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర మతస్తుల నుండి తమ గ్రామస్తులను, దేవాలయాన్ని, గ్రామాన్ని రక్షించుకోవడం తమ అందరి బాధ్యత అని ఈ విషయాన్ని అధికారులు సహకరించాలని కోరారు.ఎవరైనా మతపరమైన ప్రచారం గానీ మతమార్పిడి పేరుతో ప్రజలకు మభ్యపెడితే కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హిందూ సంఘా నాయకులు వేముల సంతోష్ హెచ్చరించారు.ఈ సందర్భంగా హిందూ సంఘం నాయకులు అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపిన లింగంపేట శ్రీనివాస్, అంకార్ సుధాకర్, వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్ కుమార్ గాజోజు సంతోష్, వారికి సంఘీభావం తెలిపారు.

# స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## - ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందజేత



**జగిత్యాల (మన వెలుగు) ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మెమోరాండం సమర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిల జనాభాను తగ్గించి చూపుతూ కులగణన చేపట్టారు. గతంలో బిసిలు 56 శాతం ఉంటే ప్రస్తుతం సర్వేలో 46శాతం చూపించి బిసిల జనాభాను తగ్గించారు. కులగణనను, బిసిల జనాభాను ఎందుకు తక్కువ చేసి చూపించారు. గత సమగ్ర కుటుంబ సర్వేలో లెక్కలతో పోలిస్తే ఇప్పుడు బిసిల జనాభా ఎందుకు తగ్గింది. తెలంగాణలో 3.32 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరే కాకుండా 62 లక్షల మంది ఒకటవ తరగతి నుండి 17 ఏళ్ల వయసు వారు ఉన్నారు. వీరందరితో కలిపి 4,33,29,722 బిసిలు ఉన్నారు. కానీ కులగణన సర్వేలో తక్కువ చూపించారు. కావున సర్వే జరగని ప్రాంతాల్లో తిరిగి రీసర్వే జరిపించాలని బిసి సంఘం డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బిసిలు ఉన్నారు. తమిళనాడు సలహాలు కేంద్రాన్ని ఒప్పించి బిసిలకు 42శాతంరిజర్వేషన్ కల్పించి దానికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కామారెడ్డిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బిసి లకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి. బిసిలకు బిసి ఫెడరేషన్లు బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బిసి లకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించి అంతరించిపోతున్న బిసి కుల వృత్తులను ఆదుకోవాలి. కేంద్రంలో జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలి దేశంలోని ప్రతి సామాజికవ ర్గాలవారికి వారి వారి జనాభా అనుగుణంగా విద్య, ఉద్యోగ రాజకీయరంగాల్లో ప్రాతినిధ్యం కల్పించాలి. 75 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, వాటా ఎందుకు ఇవ్వడం లేదు. బిసి లకు అన్ని రంగాలలో జనాభా ప్రకారం ప్రకారం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.బిసి లకు స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి బిసికి సబ్సిడీతో కూడిన రుణాలను అందజేయాలి. కేంద్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.బిసి లకు ఇస్తున్న హామీలకు చట్టబద్ధత కల్పించాలి.బిసి కులవృత్తులకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలి.బిసి ల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, జగిత్యాల బిసి సంఘం దుబాయ్ ఎన్నారై, యాగండ్ల రమేష్ గౌడ్, కాసారం సతీష్ గౌడ్ ,పాలెం జలంధర్,హరీష్ గౌడ్ బిసి సంఘం రొట్టె శ్రీధర్, లింబాద్రి గౌడ్, ఆంజయ్య, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణిక రత్న పురస్కారం అందుకున్న ఉద్గిరి గంగాధర్



**నిర్మల్ (మనవెలుగు) ఫిబ్రవరి 11 :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ సంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పన్నెండవ వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా ప్రాచీన పౌరాణిక నాటకాలను వెలికి తీసి వాటిని ప్రదర్శించినందుకు గాను ఉద్గిరి నడ్పి గంగాధర్ ను 'పౌరాణిక రత్న' పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పాట రాజశ్రీ, రాష్ట్ర కార్యదర్శి ఆష్త దిగంబర్, వెన్నెల డ్యాన్స్ అకాడమి డైరెక్టర్ ధనరాజ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలు అత్యధికంగా అమ్ముడయ్యే రాష్ట్రాలు




దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పట్ల క్రేజ్ వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో %జుఎ%లను కొనుగోలు చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. అవి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా పనిచేశాయి. ఈ అద్భుతమైన పనితీరు వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి జనాభా పరిమాణం, సబ్సిడీ వంటి విధానాలు. అందుకే ఎలక్ట్రిక్ టూ-వీలర్లు, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల పరంగా టాప్ 10 రాష్ట్రాలు ఏవో తెలుసుకుందాం.. 2024 సంవత్సరంలో 2,10,174 యూనిట్ల అమ్మకాలతో మహారాష్ట్ర ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో అగ్రస్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం 691,340 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలలో ఇది దాదాపు 30 శాతం. మహారాష్ట్ర దేశ ఆర్థిక రాజధానిగా ప్రసిద్ధి చెందింది. ఆటో కంపెనీలకు కూడా ప్రధాన కేంద్రంగా ఉంది. అనేక తయారీ యూనిట్లు పూణే, ఔరంగాబాద్‌లలో ఉన్నాయి. ప్రసిద్ధ ఎలక్ట్రిక్ స్కూటర్ బజాజ్ చేతక్ కూడా పూణేలో తయారు అవుతోంది. ఈ జాబితాలో కర్ణాటక రెండవ స్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో 1,55,454 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కర్ణాటక దేశంలోని ఆటో తయారీ కేంద్రాలలో ఒకటి. ద్విచక్ర వాహన విభాగంలో ఒక పెద్ద పేరు ఏథర్ ఎనర్జీ, దీని ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. 2024 సంవత్సరంలో 1,14,762 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. తమిళనాడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో మూడవ స్థానంలో ఉంది.

# ఆర్‌బిఐ బంగారు నిల్వలను ఎందుకు పెంచుతోంది..?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి. 2025లో ఇప్పటివరకు బంగారం ధర 10 శాతానికి పైగా పెరిగింది. సోమవారం బంగారం ధరలు 1.5 శాతానికి పైగా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త టారిఫ్ ప్లాన్‌లను ప్రకటించిన తర్వాత ప్రపంచ వాణిజ్య యుద్ధం భయం కారణంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఆదివారం ట్రంప్ అన్ని ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకం విధించే ప్రణాళికలను ప్రకటించారు. ఇతర దేశాలు విధించిన రేట్లకు సరిపోయే పరస్పర సుంకాలను ఈ వారం ప్రకటిస్తానని, వాటిని వెంటనే అమలు చేస్తానని కూడా ఆయన చెప్పారు. ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాల సమయంలో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. అయితే, ఆర్‌బిఐ వద్ద ఉన్న బంగారు నిల్వలతో సహా భారతదేశంలో పెరుగుతున్న బంగారు నిల్వలు ఏ అంతర్జాతీయ కరెన్సీని భర్తీ చేయడానికి ఉద్దేశించింది కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.ూచీ× నివేదిక ప్రకారం.. ఆర్బీఐ బంగారం కొనుగోళ్లకు సంబంధించి, బ్యాలెన్స్ రిజర్వ్ పోర్ట్‌ఫోలియోను నిర్వహించడానికి సెంట్రల్ బ్యాంక్ బంగారాన్ని సేకరిస్తోందని సీతారామన్ ధృవీకరించారు. భారతదేశ విదేశీ మారక నిల్వలలో అమెరికా డాలర్ ప్రధాన భాగంగా ఉన్నప్పటికీ, ఆర్‌బిఐ ఇతర కరెన్సీలు, బంగారంలో కూడా నిల్వలను కలిగి ఉంది. ఈ చర్య డాలర్ నుండి వైదొలగాలని లేదా ప్రత్యామ్నాయ అంతర్జాతీయ పరిష్కార విధానాలపై దృష్టి పెట్టాలని సూచించే బదులు నిల్వలను ఉంచాలనే ఉద్దేశం భారతదేశం వ్యూహంలో భాగమని చెప్పారు. డీ-డాలరైజేషన్ గురించి ప్రపంచవ్యాప్త చర్చలు ఊపందుకున్న సమయంలో కొన్ని దేశాలు వాణిజ్యం, నిల్వలకు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్న సమయంలో ఈ ప్రకటన వెలువడింది. అయితే, భారతదేశంలో బంగారు నిల్వలు పెరగడం అటువంటి మార్పుకు సూచన కాదని సీతారామన్ స్పష్టం చేశారు.

# కరోనా సమయంలో ఆసుపత్రి లో పుట్టిన పిల్లల వివరాలు ఆన్లైన్ చేయాలని ఫిర్యాదు

**జగిత్యాల టౌన్ (మన వెలుగు) ఫిబ్రవరి 11 :** జగిత్యాల పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా సమయంలో జన్మించిన నవజాత శిశువుల వివరాలు అప్పటి పరిస్థితులలో ఆన్ లైన్ చేయకపోవడంతో జనన ధ్రువీకరణ పత్రాలు పొందడం చాలా కష్టతరంగా మారింది. పద్ధతులను అనుసరించి పుట్టిన నవజాత శిశువు తల్లిదండ్రుల ఆధార్ వివరాలను సేకరించి వెనువెంటనే ఆన్లైన్ చేయవలసి ఉండేది. అలా చేయకపోవడంతో జనన ధ్రువీకరణ పత్రం కొరకు నాన్ అవైలబిలిటీ పద్ధతి లో ఆర్డిఓ కార్యాలయం ద్వారా రెండంచల పద్ధతిలో తీసుకోవాల్సి వస్తుంది. ఈ పద్ధతి వలన దరఖాస్తుదారులకు ఒకింత ఖర్చుతోపాటు సమయం కూడా దాదాపు 2 నెలల నుంచి 3 నెలల వరకు పడుతుంది. విషయం తెలిసిన జగిత్యాల పట్టణ హ్యూమన్ రైట్స్ సంస్థ ప్రతినిధి ఖజానాయుముద్దీన్ ఈ విషయమై ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారులను వివరాలు సేకరించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ



**వికారాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 11 :** ఫిర్యాదు దారునికి మరియు అతని కుటుంబ సభ్యులకు ధారూర్ రక్షక భట నిలయంలో నమోదైన కేసులో స్టేషన్ బెయిలు ఇవ్వడం కోసం అతని కుమారుని పేరును కేసులో నుండి తీసివేసేందుకు 30 వేలు లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు పట్టుబడిన వికారాబాద్ జిల్లా ధారూర్ రక్షక భటనిలయంలోని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ మరియు అతని డ్రైవరు బీరప్ప

# నిర్మల్ లో హోరెత్తిన కళాకారుల ప్రదర్శన

## - కళాకారులను ఆదుకుంటాం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి (మనవెలుగు) ఫిబ్రవరి 11 :** తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కళలు సాహితీ సంస్కృతి కవులు కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. కళాకారులకు కళా ఉత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం, ఆ ప్రభుత్వం తోవ లోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం కళాకారులను ఆదుకోకున్న భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జానపదాలు, నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు, చిందు యక్ష గానాలు ప్రదర్శించి కనువిందు చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, వొడిసెల అర్జున్, జమాల్, చంద్ర కాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు సాగర్ రెడ్డి, పతాని నర్సయ్య, విజయ్, గిల్లి విజయ్ తో పాటు ఉమ్మడి అదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల కళాకారులు, రాష్ట్ర అధ్యక్షులు పాట రాజశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆష్త దిగంబర్, మహిళా ఉపాధ్యక్షురాలు మొగిలి మమత, గోపి, ధనరాజ్, నాగరాజు, సిద్ధు, కావ్య, పల్లవి, మురళి, అనిల్ లు తదితరులు పాల్గొన్నారు.

# బాబా రాందేవ్ కంపెనీ పతంజలి రికార్డు బద్దలు




పతంజలి ఫుడ్స్ తన మార్కెటింగ్ వ్యూహాన్ని మార్చుకుంది. అలాగే కస్టమర్లలో నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మార్కెటింగ్‌పై చాలా డబ్బు ఖర్చు చేసింది. బాబా రామ్‌దేవ్ కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ కోసం తన మొత్తం ఖర్చులలో 2.5 శాతం ఖర్చు. బాబా రాందేవ్ కు చెందిన %ఖీవీజ+% కంపెనీ పతంజలి ఫుడ్స్, రోజువారీ వినియోగ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఆదాయ రికార్డును బద్దలు కొట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ నికర లాభం 71.29 శాతం పెరిగి రూ.370.93 కోట్లకు చేరుకుంది. ఈ సమాచారాన్ని కంపెనీ సోమవారం స్టాక్ మార్కెట్‌కు అందించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.216.54 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.9,103.13 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఇది రూ.7,910.70 కోట్లుగా ఉంది. ఈ కాలంలో కంపెనీ వ్యయం రూ.8,652.53 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.7,651.51 కోట్లుగా ఉంది. పతంజలి ఫుడ్ లిమిటెడ్ ప్రకారం.. దాని అతిపెద్ద ఆదాయ వనరు కుకింగ్ ఆయిల్. ఆయిల్ ద్వారా అతని ఆదాయంలో భారీ పెరుగుదల ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయంలో రూ.6,717 కోట్లు వంట నూనెల విభాగం నుండే వచ్చాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ సంఖ్య రూ. 5,483 కోట్లు కాగా, ఈసారి ఈ ఆదాయం 23 శాతం పెరిగింది. కంపెనీ ఖర్చు గురించి చెప్పాలంటే, పతంజలి ఫుడ్స్ తన మార్కెటింగ్ వ్యూహాన్ని మార్చుకుంది. అలాగే కస్టమర్లలో నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మార్కెటింగ్‌పై చాలా డబ్బు ఖర్చు చేసింది. బాబా రామ్‌దేవ్ కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ కోసం తన మొత్తం ఖర్చులలో 2.5 శాతం ఖర్చు చేసింది. గత 10 త్రైమాసికాల్లో ఖర్చు చేసిన అత్యధిక మొత్తం ఇది. కంపెనీ బ్రాండ్ ప్రమోషన్ల కోసం స్టార్ల విషయానికొస్తే.. ప్రస్తుతం పతంజలి తన ప్రమోషన్‌ను శిల్పా శెట్టి, షాహిద్ కపూర్, ఎంఎస్ ధోని, భోజ్‌పురి నటుడు ఖేసరి లాల్ ద్వారా చేస్తున్నారు. పతంజలి ఫుడ్స్ తనకు లాభాలను ఆర్జించడమే కాకుండా గతంలో తన పెట్టుబడిదారులకు బంపర్ లాభాలను అందించింది. పతంజలి ఫుడ్స్ పెట్టుబడిదారులకు 19 శాతం రాబడిని అందించగా, 5 సంవత్సరాలలో కంపెనీ 78 శాతం బంపర్ రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం ఆ కంపెనీ షేర్లు రూ.1,854 వద్ద ఉన్నాయి.

# దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం



కేన్ విలియమ్సన్ విజృంభించి శతకాన్ని నమోదు చేయగా, కాన్వే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా దురదృష్టవశాత్తూ 97 పరుగుల వద్ద అవుటయ్యాడు. ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను 6 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. గడాఫీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే తమ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. కేన్ విలియమ్సన్ విజృంభించి శతకాన్ని నమోదు చేయగా, కాన్వే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా దురదృష్టవశాత్తూ 97 పరుగుల వద్ద అవుటయ్యాడు. వీరిద్దరి అద్భుత ప్రదర్శన న్యూజిలాండ్ విజయంలో కీలకంగా మారింది. 305 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు విజయం సాధించాలంటే సీనియర్ బ్యాట్స్‌మెన్ నిలబెట్టుకోవాలి. అందులోనూ కెప్టెన్ విలియమ్సన్ కీలకంగా నిలిచాడు. 72 బంతుల్లోనే శతకం పూర్తి చేసిన విలియమ్సన్ చివరికి 113 బంతుల్లో 133 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ డెవాన్ కాన్వే కూడా 97 పరుగులతో జట్టుకు శక్తినిచ్చాడు. వీరిద్దరి రెండో వికెట్ భాగస్వామ్యమే న్యూజిలాండ్ విజయానికి బలమైన పునాది వేసింది. దక్షిణాఫ్రికా ముందు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే మాథ్యూ బ్రిట్జ్కే 150 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అతనికి వియాన్ ముల్డర్ 64 పరుగులతో సహకరించాడు. దక్షిణాఫ్రికా మంచి స్కోరు చేసినప్పటికీ, న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఆ జట్టు బౌలర్లను ధాటిగా ఎదుర్కొన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, విల్ ఓ'రూర్క్ తలో 2 వికెట్లు పడగొట్టారు. మైఖేల్ బ్రేస్‌వెల్ 1 వికెట్ తీసుకున్నాడు. అయితే, భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే అద్భుత ప్రదర్శన చూపారు. వారి భాగస్వామ్యం దక్షిణాఫ్రికాపై కివీస్‌కు ఘన విజయాన్ని అందించింది.

# చరిత్రకు అడుగు దూరం



రోహిత్ శర్మ బ్యాట్ గర్జిస్తే ఎలా ఉంటుందో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేతో మరోసారి రుజువైంది. ఇన్నాళ్లూ ఫామ్‌లో లేక తీవ్రంగా ఇబ్బంది పడిన హిట్‌మ్యాన్.. ఇంగ్లీష్ టీమ్ మీద చెలరేగి ఆడాడు. ఫోర్లు, సిక్సులతో వాళ్లను ఊచకోత కోశాడు. ఏకంగా 7 సిక్సులతో చెడుగుడు ఆడుకున్నాడు. స్టన్నింగ్ సెంచరీతో హిట్‌మ్యాన్ ఈజ్ బ్యాక్ అని సింహనాదం చేశాడు. ఆ మ్యాచ్‌తో ఎన్నో పాత రికార్డులకు అతడు పాతర వేశాడు. ఇప్పుడు మరో క్రేజీ రికార్డుపై గురి పెడుతున్నాడు హిట్‌మ్యాన్. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో పాటు దిగ్గజ సారథి సౌరవ్ గంగూలీ రికార్డుపై కన్నేశాడు. సుదీర్ఘ కెరీర్‌లో 266 వన్డేలు ఆడిన రోహిత్.. 10,868 పరుగులు చేశాడు. 11 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు మరో 132 పరుగుల దూరంలో ఉన్నాడు. బారాబతి స్టేడియంలో సెంచరీ బాదిన భారత సారథి.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రేపు జరిగే ఆఖరి వన్డేలోనూ భారీ సెంచరీ బాదితే అరుదైన క్లబ్‌లో చేరిపోతాడు. భారత్ తరఫున వన్డేల్లో 11 వేల క్లబ్‌లో చేరిన బ్యాటర్ల జాబితా చూసుకుంటే.. సచిన్‌తో పాటు సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ ఉన్నారు. 11 వేల మైలురాయిని అత్యంత వేగంగా అందుకున్న క్రికెటర్‌గా కోహ్లీ (10 సంవత్సరాల 302 రోజులు) ఉన్నాడు. వీళ్ల సరసన చేరేందుకు రోహిత్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఆఖరి మ్యాచ్‌తో ఈ క్లబ్‌లో జాయిన్ అవుతాడా? లేదా చాంపియన్స్ ట్రోఫీలో ఆ ఘనతను అందుకుంటాడా? అనేది చూడాలి.

# ఆ బౌలర్‌కు బదులు కుల్దీప్‌నే ఆడించాలి



రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కుల్దీప్ యాదవ్ సేవలను ఉపయోగించుకోవాలని భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సూచించాడు. వరుణ్ చక్రవర్తితో పోల్చితే వన్డే ఫార్మాట్‌లో కుల్దీపే మెరుగైన బౌలర్ అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. కుల్దీప్‌ను తుది జట్టులో చోటు కల్పించాల్సిందేనని పేర్కొన్నాడు. టి20 ఫార్మాట్‌లో వరుణ్ చక్రవర్తి తిరుగు లేని బౌలర్ అన్నాడు. అయితే వన్డేలకు అతని బౌలింగ్ సరిపోదన్నాడు. అతనితో పోల్చితే కుల్దీప్ వన్డేల్లో చాలా బెటర్ అని అభిప్రాయపడ్డాడు. 2019 వన్డే ప్రపంచకప్‌లో కుల్దీప్ మెరుగైన బౌలింగ్‌తో అలరించిన విషయాన్ని రైనా గుర్తు చేశాడు. త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో వరుణ్ కంటే కుల్దీప్‌ను ఆడిస్తేనే టీమిండియాకు ప్రయోజనంగా ఉంటుందని రైనా పేర్కొన్నాడు.

# టీమిండియా స్టార్లకు డేంజర్



టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్లానింగ్, వ్యూహాలు ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారాయి. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో అతడు తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. టెస్టుల్లో వరుస వైఫల్యాలతో తీవ్ర విమర్శలపాలైన టీమిండియా.. తనకు అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో దుమ్మురేపుతోంది. ఇంగ్లండ్‌తో తొలుత జరిగిన టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న మెన్ ఇన్ బ్లూ.. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను పట్టేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గర నుంచి పలువురు బ్యాటర్లు, బౌలర్లు తిరిగి ఫామ్‌ను అందుకోవడంతో మనకు ఢోకా లేదని, చాంపియన్స్ ట్రోఫీ కూడా మనదేనని అభిమానులు అంటున్నారు. అయితే భారత జట్టులో జరుగుతున్న పలు విషయాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. శ్రేయస్ అయ్యర్, శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్.. ఈ ముగ్గురూ గత కొన్నేళ్లుగా భారత వన్డే జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు. ఒకర్ని మించి ఒకరు పెర్ఫార్మ్ చేస్తున్నారు. గిల్ ఓపెనర్‌గా, అయ్యర్ ఫోర్త్ డౌన్‌లో, రాహుల్ 5వ పొజిషన్‌లో ఆడుతూ వస్తున్నారు. ఆయా పొజిషన్లలో 50కి పైగా యావరేజ్‌తో హాఫ్ సెంచరీలు, సెంచరీలు బాదుతూ తమ స్థానాలను పదిలం చేసుకున్నారు. కానీ కోచ్ గంభీర్ వ్యవహార శైలితో వీళ్ల కెరీర్‌లే డేంజర్‌లో పడేలా ఉన్నాయి. ముఖ్యంగా రాహుల్‌తో గౌతీ వ్యవహరిస్తున్న తీరు అతడ్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ-2025కి మరో వారం రోజులు కూడా టైమ్ లేదు. ఈ తరుణంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో ప్రయోగాల పేరిట తొలి మ్యాచ్‌లో గిల్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించారు. నంబర్ 4లో తిరుగులేని రికార్డు ఉన్న అయ్యర్‌ను అసలు ప్లేయింగ్ ఎలెవన్‌లోకే తీసుకోలేదు. విరాట్ కోహ్లీ మోకాలి గాయం తగ్గకపోవడంతో టీమ్‌లోకి తీసుకుంటున్నామని ముందు రోజు రాత్రి అయ్యర్‌కు సమాచారం ఇచ్చారు. ఇది స్వయంగా శ్రేయస్ బయటపెట్టాడు. అటు నంబర్ 5లో లెఫ్ట్-రైట్ కాంబినేషన్ పేరిట రాహుల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను ఆడిస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు రాహుల్‌కు తగినంత బ్యాటింగ్ ప్రాక్టీస్, కాన్ఫిడెన్స్ అవసరం. అయినా అతడ్ని ఆఖర్లోనే ఆడిస్తున్నారు. హార్దిక్ పాండ్యాది కూడా ఇదే పరిస్థితి. అసలు బ్యాటింగ్ యూనిట్‌లో ఎవరి ప్లేస్ ఎక్కడో క్లారిటీ లేకపోవడం, ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎవరెవరు ఉంటారనే స్పష్టత లేకపోవడంతో గంభీర్‌పై విమర్శలు వస్తున్నాయి. ఇవేం పిచ్చి పనులు అంటూ అతడి మీద సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. ఆటగాళ్లలో అభద్రతా భావం సృష్టించడం సరికాదని.. వాళ్లకు భరోసా ఇవ్వాలంటూ గంభీర్‌పై ఏకంగా వరల్డ్ కప్ హీరో జహీర్ ఖాన్ సీరియస్ అయ్యాడంటేనే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లేయర్లకు అండగా ఉండకపోతే టీమ్‌కే నష్టమని.. దీనికి భవిష్యత్తులో గౌతీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించాడు జహీర్. మరి.. గంభీర్ తన తప్పులను సరిదిద్దుకుంటాడేమో చూడాలి.

# వి'రాటు'దేలేనా....?



టీమిండియా సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లి తన పేలవమైన ఫామ్‌ను ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తున్నాడు. ఆదివారం కటక్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో కోహ్లి సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఇటీవల ముగిసిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో కోహ్లి పేలవమైన ఫామ్‌తో నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. ఫామ్‌ను అందుకోవాలనే లక్షంతో రంజీ ట్రోఫీలో సయితం బరిలోకి దిగాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం దొరికినా కోహ్లి సద్వినియోగం చేసుకోలేక పోయాడు. మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా విఫలమయ్యాడు. 8 బంతులు ఎదుర్కొన్న కోహ్లి ఐదు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో విరాట్ వైఫల్యం జట్టును కలవరానికి గురి చేస్తోంది.వరుస అవకాశాలు లభిస్తున్నా కోహ్లి మాత్రం తన బ్యాటింగ్‌ను ఏమాత్రం మెరుగుపరుచుకోలేక పోతున్నాడు. ప్రతి మ్యాచ్‌లోనూ తక్కువ స్కోరుకే వికెట్‌ను పారేసుకుంటున్నాడు. కోహ్లి బ్యాటింగ్ తీరు అభిమానులను కలవరానికి గురిచేస్తోంది. అతను ఇలాగే ఆడితే రానున్న రోజుల్లో టీమిండియాలో చోటు కాపాడుకోవడం కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఒకప్పుడూ పరుగుల యంత్రంగా పేరున్న కోహ్లి ఇటీవల కాలంలో కనీసం 25 పరుగుల మార్క్‌ను కూడా అందుకోలేక పోతున్నాడు. దీన్ని బట్టి అతని ఫామ్ ఏ స్థాయిలో సాగుతుందో ఊహించుకోవచ్చు. కివీస్, ఆస్ట్రేలియా సిరీస్‌లతో పాటు దేశవాళీ, ఇంగ్లండ సిరీస్‌లలో కోహ్లి వరుస వైఫల్యాలు చవిచూస్తున్నాడు. ఇది కోహ్లితో పాటు టీమ్‌ను ఆందోళన కలిగించే అంశమే. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన కోహ్లి కొంతకాలంగా తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమవుతున్నాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో కోహ్లి ఫామ్‌ను అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోహ్లి గాడిలో పడితే టీమిండియా బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విధ్వంసక శతకంతో ఫామ్‌ను అందుకున్నాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్య తదితరులు బాగానే బ్యాటింగ్‌ను చేస్తున్నారు. కెఎల్ రాహుల్, విరాట్ కోహ్లిలు కూడా గాడిలో పడితే రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి.

# మరో రంగంలోకి ప్రవేశించిన ముఖేష్ అంబానీ



ముఖేష్ అంబానీ.. ప్రపంచంలోనే అత్యంత ధనుకుల జాబితాలో ఉన్నారు. అంబానీ వ్యాపారం రంగంలో దూసుకుపోతున్నారు. ఇప్పుడు మరో సరికొత్త రంగంలోకి అడుగు పెట్టారు. ఓ కంపెనీలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డ్రింగ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇప్పుడు స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సోమవారం 'స్పిన్నర్' అనే స్పోర్ట్స్ డ్రింక్‌ను విడుదల చేసింది. ఆ కంపెనీ ఈ పానీయాన్ని దిగ్గజ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో కలిసి తయారు చేసింది. ఈ పానీయం గురించి ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ దాని ధరను కేవలం రూ.10గా నిర్ణయించింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ రాబోయే 3 సంవత్సరాలలో %వి%1 బిలియన్ స్పోర్ట్స్ పానీయాల మార్కెట్‌ను సృష్టించడంలో సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. స్పిన్నర్ పానీయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, దాని అమ్మకాలను పెంచడానికి కంపెనీ లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ వంటి ఐపిఎల్ జట్లతో కూడా భాగస్వామ్యం కుదుర్చుకుంది. రిలయన్స్ స్పిన్నర్‌ను 3 రుచులలో విడుదల చేసింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ నిమ్మ, నారింజ, నైట్రో బ్లూ రంగులలో లభిస్తుంది. ఈ లాంచ్ సందర్భంగా శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ, దీని పట్ల నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఒక క్రీడాకారుడిగా, స్పోర్ట్స్ డ్రింక్స్ అవసరాన్ని నేను అర్థం చేసుకున్నాను. అలాగే స్పిన్నర్ ప్రతి భారతీయుడు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను అని అన్నారు. రిలయన్స్ స్పోర్ట్స్ డ్రింక్స్ తయారు చేయడానికి ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మురళీధరన్ కు చెందిన ముత్తయ్య బెవరేజెస్ కంపెనీ క్రీడా పానీయాలను తయారు చేస్తుంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం తర్వాత, స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్‌ను మైసూర్‌లోని మురళీధరన్ కంపెనీ ప్లాంట్‌లో కూడా తయారు చేస్తారు. స్పిన్నర్ ప్రారంభించిన తర్వాత, ఆ కంపెనీ స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లో కోకా-కోలా, పెప్సికో వంటి కంపెనీలతో పోటీ పడుతుందని భావిస్తున్నారు. కోకా-కోలా కంపెనీ ఈ రంగంలోకి 3 సంవత్సరాల క్రితం ప్రవేశించింది. పెప్సికో దాని 500%ఎశ్రీ% బాటిల్ ధర రూ. 50 ఉంటే రిలయన్స్ స్పిన్నర్‌ను రూ. 10 కి ప్రారంభించింది.

# ఈ కూరగాయలోని ఆరోగ్య ప్రయోజనాలు

మార్కెట్లో వేల సంఖ్యలో కూరగాయలు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని కూరగాయలు కొన్ని సీజన్లలో మాత్రమే లభిస్తాయి. మరికొన్ని కూరగాయలు శీతాకాలంలో మాత్రమే లభిస్తాయి. అలాంటి కూరగాయలలో ఒకటి చిక్కుడు. ఈ ఆకుపచ్చని కూరగాయ పోషకాలకు శక్తివంతమైనది. చిక్కుడులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ కూరగాయలో విటమిన్లు ఎ, సి, కె లతో పాటు, ఇనుము, కాల్షియం, మెగ్నీషియం కూడా సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇందులో ఉండే లుటిన్ వృద్ధాప్యంలో కంటిశుక్లం, దృష్టి లోపం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది తక్కువ కేలరీలు కలిగిన కూరగాయ. అంతే కాదు, ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గే వారికి సహాయపడుతుంది. ఇది అధిక ఫైబర్ కలిగిన కూరగాయ, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మెగ్నీషియం కూడా చిక్కుడులో పుష్కలంగా లభిస్తుంది. దీనివల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుంది. చిక్కుడులో జింక్ కంటెంట్ ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడంలో సహాయపడుతుంది. ఇది అనేక రకాల అనారోగ్యాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బీన్స్‌లో ఇనుము, రాగి, జింక్, మెగ్నీషియం, భాస్వరం, ప్రోటీన్, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది మెదడు, గుండె, జీర్ణక్రియ, క్యాన్సర్ రక్షణ, చిగుళ్ల ఆరోగ్యం, మానసిక స్థితి మార్పులు, శక్తిని పెంచేవి వంటి లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చిక్కుడు పోషకాల సంపద. ఫైబర్ అధికంగా ఉండే ఈ కూరగాయలో మీ గుండెను రక్షించే ఫ్లేవనాయిడ్లు కూడా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, ఫైబర్, ఫోలేట్, నియాసిన్, పిరిడాక్సిన్, రిబోఫ్లేవిన్, థియామిన్, సోడియం, పొటాషియం, కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, సెలీనియం, జింక్ వంటి పోషకాల పుష్కలంగా ఉన్నాయి. చిక్కుడును రెగ్యులర్ గా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఇది శరీరానికి తగిన శక్తిని అందించి వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇవి హృద్రోగాలు, క్యాన్సర్ వంటి సమస్యలను సైతం దూరం చేస్తాయి. చిక్కుడులో ఉండే క్యాల్షియం, విటమిన్ డి ఎముకలను దృడంగా మారుస్తుంది. గర్భిణీలు, బాలింతలు, వ్యాయామం చేసేవారు వీటిని తీసుకోవడం మంచిది.



# మామిడి ఆకుల్లో ఆరోగ్య మంత్రం..!

మామిడిపండు.. అందరికీ ఎంతో ఇష్టమైన పండు.. పిల్లల నుంచి పెద్దల వరకు మామిడి పండు పేరు వినగానే నోట్లో నీళ్లురుతాయి..ఇది మంచి రుచిని మాత్రమే కాకుండా అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కానీ, దీనితో పాటు, మామిడి ఆకులు కూడా ఆరోగ్యానికి ఎంతో విలువైనవని మీకు తెలుసా..? వీటిలో చాలా వరకు ఔషధ గుణాలు ఉన్నాయంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మామిడి ఆకులను శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారని చెబుతున్నారు. మామిడి ఆకులతో ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. మామిడి ఆకులతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణనులు. రక్తపోటును తగ్గించడం, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడం, ఉబ్బసాన్ని నియంత్రించడం, కడుపును ఆరోగ్యంగా ఉంచడం వరకు అనేక ఆరోగ్య సమస్యలలో మామిడి ఆకులు ప్రయోజనాలను అందిస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం, మామిడి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మాంగిఫెరిన్, ఫ్లేవనాయిడ్లు వంటి అంశాలు వీటిలో కనిపిస్తాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి. గ్లూకోజ్‌ను మెరుగుపరుస్తాయి. మామిడి చెట్టు ఆకులను సాంప్రదాయకంగా రక్తపోటును తగ్గించడానికి ఉపయోగిస్తారు. వాటిలో క్వెర్సెటిన్, ఐసోక్వెర్సిట్రిన్, ఆస్ట్రాగాలిన్ వంటి క్రియాశీల పదార్థాలు ఉంటాయి. ఇవి అధిక బిపిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటితో పాటు, మామిడి ఆకులు బరువు తగ్గించడంలో, కాలేయంలో పేరుకుపోయిన మురికిని తొలగించడంలో, ఫంగస్‌ను వదిలించుకోవడంలో కూడా సహాయపడతాయి. మామిడి ఆకుల నుండి తయారుచేసిన కషాయాన్ని అతిసారం, విరేచనాలు, ఇతర కడుపు సంబంధిత వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. ఈ ఆకులలో టానిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను శాంతపరచడంలో సహాయపడతాయి. మామిడి ఆకులను తినడానికి సులభమైన మార్గం టీ లేదా కషాయం తయారు చేసుకోవడం. దీని పొడి కూడా అందుబాటులో దొరుకుతుంది. దీనిని గోరువెచ్చని నీటిలో మరిగించి తాగొచ్చు. కానీ ముందుగా, ఒక వైద్యుడు లేదా నిపుణుడి సలహా తీసుకోండి. మామిడి ఆకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన ఫినాలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ వంటి వ్యాధుల వల్ల కలిగే వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఆస్తమా, బ్రోన్కైటిస్, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి సాంప్రదాయ వైద్యంలో మామిడి ఆకు టీని ఉపయోగిస్తారు. ఈ ఆకులు కఫహర లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి రద్దీని తగ్గించడంలో సహాయపడతాయి.



# గుండెపోటుకు దివ్యౌషధం ఈ విత్తనాలు..!

ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రైఫ్రూట్స్ అంటే బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, పిస్తాపప్పులు మాత్రమే అని అనుకుంటే పొరపాటే.. కానీ కాలం గడిచేకొద్దీ, అనేక కొత్త రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్ మార్కెట్లో అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పుడు, మరో కొత్త రకం విత్తనం ఆ జాబితాలో చేరింది. అవి జనపనార విత్తనాలు. జనపనార గింజల్లో ఫైబర్, ప్రోటీన్, ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, సల్ఫర్, ఇనుము, జింక్, సోడియం, విటమిన్లు బీ6, బీ12, ఇ, ఖ పుష్కలంగా ఉన్నాయి.ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటే, సీజనల్ వ్యాధులు దాడి చేయవు. ఈ విత్తనాలను తినడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా జనపనార గింజలు తినడం వల్ల కీళ్ల నొప్పులను నివారించవచ్చు. కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఈ విత్తనాలను తింటే త్వరలోనే ఉపశమనం లభిస్తుంది. ఈ విత్తనాలు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా మంచివి. కాబట్టి, ఈ విత్తనాలను క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది.



# తరచూ అనారోగ్యం పాలవుతున్నారా...?

కూరగాయలు, పండ్లు కట్ చేసుకునేందుకు మార్కెట్లో వివిధ రకాల చాపింగ్ బోర్డులు అందుబాటులో ఉంటున్నాయి. రకరకాల డిజైన్లు, రంగుల్లో చూడగానే కొనేయాలనిపించే విధంగా వీటిని తయారు చేస్తున్నారు. కొందరు ఆరోగ్యానికి ప్లాస్టిక్ మంచిది కాదని ఏకంగా చెక్క చాపింగ్ బోర్డులు కొని రిలాక్స్ అవుతున్నారు. కానీ, వీటి గురించి తాజా అధ్యయనాలు ఏం చెప్తున్నాయో తెలిస్తే మీకు వెన్నులో వణుకు పుడుతుంది. మీ ఇంట్లో పిల్లలు తరచూ అనారోగ్యం పాలవుతున్నారా? మీకు కూడా భోజనం తర్వాత ఏదైనా అసౌకర్యంగా అనిపించిన భావన కలుగుతుందా? అయితే మీరు వెంటనే అలర్టవ్వండి. మీరు చేస్తున్న పొరపాట్లే అందుకు కారణం కావచ్చు. మీరు విన్నది నిజమే. కిచెన్ లో మీరు చేసే చిన్న పొరపాట్లే ప్రాణాంతకంగా మారవచ్చు. మీరు వినియోగిస్తున్న చాపింగ్ బోర్డులు మీ ఆరోగ్యాన్ని లోలోపల తినేస్తున్నాయని మీకు తెలుసా? తాజా అధ్యయనాలు ఇవే చెప్తున్నాయి. చాపింగ్ బోర్డుల సంస్కృతి నిజానికి భారతీయులది కానే కాదు. ఫారెన్ ఉత్పత్తుల పుణ్యమా అని భారత్ లోనూ వీటి వినియోగం మొదలైంది. అంతకు ముందు ప్రజలు కూరగాయలు కత్తిరించుకునేందుకు సాధారణ స్టీలు పరికరాలనే ఉపయోగించేవారు. కానీ, ఇప్పుడు చాపింగ్ బోర్డులకు అలవాటు పడి భయంకర వ్యాధులు కొనితెచ్చుకుంటున్నారు. ప్లాస్టింగ్ చాపింగ్ బోర్డులు మంచివి కావనే వార్తలు రావడంతో అంతా సహజంగానే చెక్క చాపింగ్ బోర్డులకు మారిపోయారు. కానీ, ఇవి ఇంకా ప్రమాదకరం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం వాడే కలప ఏదైనా రంధ్రాలతో కూడి ఉంటుంది. మనం టమాటోలు, పచ్చిమిర్చి, చికెన్, వెల్లుల్లి వంటివి వీటిపై తరిగినప్పుడు అందులోని సారాన్ని ఇవి సులభంగా గ్రహిస్తాయి. ఆ తర్వాత వీటిలో వ్యాధులకు కారణమైన బ్యాక్టీరియా, శిలీంధ్రాలు పెరగడం మొదలవుతాయి. ఇక వాటిపై కొంతకాలం తర్వాత పగుళ్లు, గీతలు పడ్డప్పుడు ఆ చిన్న ముక్కలు కాస్తా ఆహారంలో కలుస్తాయి. వీటిని తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ ప్రమాకర వ్యాధుల బారిన పడుతుందని సీనియర్ వైద్యులు చెప్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వీటి వాడకం వల్ల కలిగే ప్రమాదాలేంటో చూద్దాం. సరిగ్గా శుభ్రం చేయని చాపింగ్ బోర్డుల కారణంగా ఇ కోలి, సాల్మొనెల్లా అనే ప్రాణాంతక బ్యాక్టీరియాలు తయారవుతాయి.



# బియ్యం పిండి రొట్టెలు తింటే

బియ్యం పిండి రోటీలో ఫైబర్, ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. మీకు అజీర్ణ సమస్య ఉంటే బియ్యం పిండి రోటీ తినవచ్చు. ఇది మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. బియ్యం రొట్టె త్వరగా జీర్ణమవుతుంది. బియ్యం పిండి రోటీ అనేది ఒక సాంప్రదాయ, రుచికరమైన ఎంపిక. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. గోధుమ పిండి రోటీతో పోలిస్తే, బియ్యం పిండి రోటీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. బియ్యం పిండి రోటీ మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. బియ్యం పిండి రోటీలో ఫైబర్, ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. మీకు అజీర్ణ సమస్య ఉంటే బియ్యం పిండి రోటీ తినవచ్చు. ఇది మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. బియ్యం రొట్టె త్వరగా జీర్ణమవుతుంది. బియ్యం పిండితో చేసిన రోటీలు తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. బరువు తగ్గడంలో సహాయపడుతుంది: బియ్యం పిండి రోటీలో తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బియ్యం పిండి రోటీ తినడం వల్ల బరువు నియంత్రణలో సహాయపడుతుంది. గోధుమ రోటీతో పోలిస్తే బియ్యం రోటీలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. జీర్ణవ్యవస్థ బలపడుతుంది: బియ్యం పిండి రోటీలో ఫైబర్, ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. మీకు అజీర్ణ సమస్య ఉంటే బియ్యం పిండి రోటీ తినవచ్చు. ఇది మీ జీర్ణవ్యవస్థను చాలా బలోపేతం చేస్తుంది. చక్కెర నియంత్రణలో ఉంటుంది: బియ్యం పిండి రోటీలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. బియ్యం పిండి బ్రెడ్ తీసుకోవడం వల్ల మీ చక్కెర స్థాయి కూడా నియంత్రణలో ఉంటుంది. ఇది గోధుమ రోటీ కంటే చాలా మంచిది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది: బియ్యం పిండి రోటీలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ఇతర పోషకాలు ఉంటాయి. బియ్యం పిండి రోటీలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. బియ్యం పిండిలో విటమిన్లు, ఖనిజాలు మెండుగా ఉంటాయి. ఇవి మన చర్మాన్ని, జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి బాగా సహాయపడతాయి. ఈ రొట్టెను తింటే జుట్టు, చర్మ సమస్యలు తగ్గిపోతాయని నిపుణులు చెబుతున్నారు.



## ఈ రెండు పండ్లను కలిపి తింటే..ఎంత డేంజరో తెలుసా..?

పండ్లు మన ఆరోగ్యానికి చాలా అవసరం. వైద్యులు సైతం పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పదేపదే చెబుతుంటారరు. పండ్ల ద్వారా ప్రోటీన్, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి అందుతాయి. కొంతమంది వివిధ రకాల పండ్లను సలాడ్ రూపంలో తినడానికి ఇష్టపడతారు. అయితే, అరటిపండు, బొప్పాయి కలిపి తినడం మాత్రం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు ఫ్రూట్స్ కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తున్నారు వైద్యులు. పూర్తి వివరాల్లోకి వెళితే. బొప్పాయి,అరటి పండు రెండు విభిన్న స్వభావం కలిగిన పండ్లు. అందుకే వాటిని కలిపి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు వైద్యులు. బొప్పాయి, అరటిపండు కలిపి తింటే వాంతులు, కడుపునొప్పి, తలనొప్పి, వికారం, ఎసిడిటీ, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అలర్జీ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాదు..ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నారు. అరటి పండులో శరీరానికి అవసరమైన పొటాషియం, క్యాల్షియం లభించి శరీర కండరాలు కూడా బలపడతాయి. బొప్పాయి ని రెగ్యులర్ గా తినడం వల్ల కొలెస్ట్రాల్ ని అదుపులో ఉంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. బొప్పాయి శరీరాన్ని వేడి చేస్తుంది. రెండు వేర్వేరు స్వభావాలు కలిగిన ఈ రెండు పండ్లను తినడం మంచిది కాదు. ఈ సమస్యలు కూడా సాధ్యమే అంటున్నారు. బొప్పాయి, అరటిపండును విడివిడిగా తినడం మంచిది. వాటిని విడివిడిగా తినడం వల్ల ఈ పండ్లలోని పోషకాలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అరటిపండులో కాల్షియం, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బొప్పాయిలో విటమిన్లు ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, అలాగే అనేక బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివి. శ్వాస సమస్యలు ఉన్నవారు బొప్పాయి తినకపోవడం మంచిది. అరటి, బొప్పాయి కాంబినేషన్ తినడం వల్ల సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అంతేకాదు..కామెర్లు సమస్యతో బాధపడుతున్నవారు కూడా బొప్పాయి అస్సలు తినకూడదంటున్నారు. ఇందులోని పపైన్, బీటా కెరోటిన్ కామెర్లు సమస్యను పెంచుతుందని చెబుతున్నారు. అరటిపండు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. బొప్పాయి పండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విడిగా తింటే మంచిది. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే బొప్పాయి, అరటిపండు విడివిడిగా తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది.

